వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 305 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/-



## పాక్ ఆక్రమిత కాశ్మీర్ అప్రమత్తం

- యుద్ధం వస్తుందన్న భయంలో పాలకులు
- 2 నెలలకు సరకులు సిద్ధం చేసుకోవాలని ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ

పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణ నెలకొన్న వేళ యుద్ధం తప్పదన్న ఆందోళన ఇరు దేశాల్లోనూ ఉంది. పాక్ ఇప్పటికే యుద్ధ సన్నద్ధతకు దిగింది. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి -మిగతా 2 లో

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల పరిధిలోని డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల నిమిత్తం దోస్త్ షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 3వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రూ. 200 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 10 నుంచి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. మే 29న ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్‌మెంట్ జరగనుంది. ఫస్ట్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు మే 30 నుంచి జూన్ 6వ తేదీలోపు -మిగతా 2 లో



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

బీసీ బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరులు కృతజ్ఞతలు

హైదరాబాద్,

కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప -మిగతా 2 లో





## అమరావతి అంటే ఒకనగరం కాదు

# ఒక శక్తి



### 60 వేలకోట్ల పనులకు శంకుస్థపానలు

- చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది
- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- ఇవన్నీ ఏపీ ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

అమరావతి,

ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. -మిగతా 2 లో



## గ్రూప్-1 నియామకాలపై స్టే

జూన్ 11కి విచారణ వాయిదా!

హైదరాబాద్ ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రంలో గ్రూప్–1 నియామకాలను తాతాలికంగా నిలిపివేస్తూ ఏప్రిల్ 17న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. గ్రూప్–1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ ఎం. పరమేశ్ మరో 20 మంది అభ్యర్థులు దాఖలు చేసిన కేసులో న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ఈ నెల 17న నియామకాల -మిగతా 2 లో


## సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

- కాంగ్రెస్ అగ్రనేతలకు కోర్టు శ్రీముఖం
- నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ



న్యూఢిల్లీ ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ

నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. -మిగతా 2 లో



## ఢిల్లీలో భారీ వర్షం..

- నలుగురు మృతి..
- 100 విమానాలు ఆలస్యం

న్యూఢిల్లీ:ప్రజా స్వేచ్ఛ

దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షం ముంచెత్తింది. వర్షానికి ఈదురుగాలులు తోడవడంతో జనజీవనం స్తంభించింది. శుక్రవారం తెల్లవారుజామున ఢిల్లీతోపాటు దాని పరిసర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఏకధాటిగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయింది. -మిగతా 2 లో



## కాంగ్రెస్ రంగు తేలిపోయింది

- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం
- బీజేపీతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
- హరీష్ సమక్షంలో పలువురు బీజేపి కార్యకర్తల చేరిక

సంగారెడ్డి, ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ

పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్షం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా -మిగతా 2 లో

## ఉగ్రవాదులను వేటాడటంలో భారత్‌కు సహకరించాలి..

- పాక్‌కు జేడీ వాన్స్ సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ

పెహల్‌గామ్ ఉగ్రదాడితో భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. రెండు దేశాల మధ్య నెలకొన్న తాజా పరిణామాలపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తాజాగా స్పందించారు. దాడి తర్వాత విస్తృత ప్రాంతీయ సంఘర్షణలకు దారితీయకుండా భారత్ స్పందన ఉంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాదులను వేటాడటంలో ఆ దేశం భారత్‌కు సహకరించాలని కోరారు.కాగా, జేడీ వాన్స్ తన ఫ్యామిలీతో -మిగతా 2 లో



## నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

- భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం
- అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ

ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ పక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. -మిగతా 2 లో



www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

# పాక్ ఆక్రమిత కాశ్మీర్ అప్రమత్తం

(మొదటి తరువాయి)

తరుణంలో ఆహారం నిల్వ చేసుకోవాలంటూ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం చేసింది. రెండు నెలలకు సరిపడా ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు సూచనలు చేశాం అని చౌద్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం వెల్లడించారు. అలాగే స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు- చేసింది. ఆహారం, ఔషధాలు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు ఈ మొత్తాన్ని కేటాయించినట్లు- ఉల్‌హక్ తెలిపారు.స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీఓకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్- ఆ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగపడే ప్రదేశంగానే పీఓకేను పాక్ చూస్తోంది. పీఓకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ కరవవుతోంది. దివాళ అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు-, వరుస ఉగ్రదాడులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ భారత్ అనుకూలవాదం వినిపిస్తోంది. భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ ఇటీవల మాట్లాడుతూ.. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

# అమరావతి అంటే ఒకనగరం కాదు... ఒక శక్తి

(మొదటి తరువాయి)

అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది.

# సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

(మొదటి తరువాయి)

ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీ-సులు ఇవ్వాలని ఈడీ ఇటీవల ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఛార్జిషీట్‌పై న్యాయబద్ధమైన విచారణ జరిగే సమయంలో ఎప్పుడైనా అవతలి పక్షంవారు తమ వాదనలు వినిపించే హక్కు ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. దీనిపై తదుపరి విచారణను మే8కి వాయిదా వేస్తున్నట్లు- పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఆస్తులున్న ప్రాంతాల్లో (ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించింది.

# నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

(మొదటి తరువాయి)

ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న పైవంతెన కోసం భూమి సేకరణ పక్రియలో జాప్యం అవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వంతెన కింద రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు- చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హై-టె-క్ సిటీ- కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ-, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు.నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ రంగు తేలిపోయింది

(మొదటి తరువాయి)

విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్ధిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుందని హరీశ్ రావు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

(మొదటి తరువాయి)

ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.సెకండ్ ఫేజ్ దరఖాస్తుల ప్రక్రియ మే 30 నుంచి జూన్ 8 వరకు కొనసాగనుంది. సెకండ్ ఫేజ్‌లో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వారు రూ. 400 చెల్లించాల్సి ఉంటుంది. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 13న రెండో దశ సీట్లు కేటాయించనున్నారు. జూన్ 13 నుంచి 18వ తేదీ లోపు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. థర్డ్ ఫేజ్ దరఖాస్తుల ప్రక్రియ జూన్ 13 నుంచి 19వ తేదీ వరకు కొనసాగనుంది. రిజిస్ట్రేషన్‌కు రూ. 400 చెల్లించాలి. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. జూన్ 23న సీట్ల కేటాయింపు జరగనుంది. జూన్ 23 నుంచి 28 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం కల్పించారు. జూన్ 30 నుంచి డిగ్రీ ఫస్టియర్ తరగతులు ప్రారంభం కానున్నాయి.

# గ్రూప్-1 నియామకాలపై స్టే

(మొదటి తరువాయి)

ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశాలిచ్చారు. తాజాగా ఈ వ్యాజ్యం శుక్రవారం విచారణకు వచ్చింది.ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫు న్యాయవాది రచనా రెడ్డి, టీజీపీఎస్సీ తరఫున న్యాయవాది రాజశేఖర్ తమ వాదనలు వినిపించారు. రీకౌంటింగ్‌లో ఓ అభ్యర్థికి 60 మార్కులు తగ్గాయని రచనా రెడ్డి కోర్టుకు తెలపడంతో సదరు అభ్యర్థి పత్రాలు కోర్టుకు సమర్పించాలని టీజీపీఎస్సీని న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి విచారణలో పత్రాలు సమర్పిస్తామని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది తెలిపారు. వెకేషన్‌లోగా స్టేపై నిర్ణయం తీసుకోవాలని డివిజన్ బెంచ్ చెప్పిందని టీజీపీఎస్సీ కోర్టుకు తెలిపింది. కాగా, విచారణను వేగంగా ముగించలేమని జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు తెలిపారు. వేలాది మందికి సంబంధించిన విషయం కాబట్టి తొందరపడవద్దని, వెంటనే తీర్పు కావాలని ఒత్తిడి చేయవద్దని సూచించారు. తదుపరి విచారణను ధర్మాసనం జూన్ 11వ తేదీకి వాయిదా వేసింది. అప్పటిదాకా మధ్యంతర ఉత్తర్వులు అమల్లో ఉంటాయని వెల్లడించింది.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

(మొదటి తరువాయి)

బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు- ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

# ఢిల్లీలో భారీ వర్షం..

(మొదటి తరువాయి)

రాకపోకలకు అంతరాయం కలిగింది. లజ్‌పత్ నగర్, ఆర్కేపురం, ద్వారక తదితర ప్రాంతాల్లో నీరు నిలిచింది. మరోవైపు బలమైన గాలులతో చెట్లు నేలకొరిగాయి. ద్వారకలోని ఖరరి కెనాల్ గ్రామంలో పొలంలో నిర్మించిన ట్యూబ్‌వెల్ గదిపై చెట్టు విరిగి పడటంతో నలుగురు మృతించారు. వారిలో ఓ మహిళ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతురాలిని 26 ఏండ్ల జ్యోతిగా గుర్తించారు. ఆమె భర్త అజయ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు.రీ వర్షం కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు 100 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరో సుమారు 40 విమానాలను దారి మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు దిల్లీ ఎయిర్?పోర్టు ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. కాగా, ఎయిర్‌పోర్టుకు వెళ్లే ముందు ప్రయాణికులు తమ విమానాల రాకపోకల్ని పరిశీలించాలని ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ప్రయాణికులను కోరింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది.

## ఉగ్రవాదులను వేటాడటంలో

# భారత్‌కు సహకరించాలి..

(మొదటి తరువాయి)

భారత పర్యటనలో ఉన్న సమయంలోనే పెహల్‌గామ్‌లో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ దాడి గురించి ఆయన స్పందించారు. పర్యాటకులపై దాడి దిగ్భ్రాంతికర విషయమన్నారు. ఈ దాడిపై భారత్ ప్రతిస్పందించడం సరైనదేనని వ్యాఖ్యానించారు. అయితే, విస్తృత ప్రాంతీయ సంఘర్షణలకు దారితీయని విధంగా భారత్ స్పందన ఉంటుందని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. ఇక పాకిస్థాన్ కూడా ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పాక్ భూభాగం నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాదులను వేటాడటంలో భారత్‌కు సహకరించాలని సూచించారు. మరోవైపు సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉగ్రదాడి తర్వాత ఎల్ఓసీ వద్ద పాక్ బలగాలు కాల్పుల విరమణ ఒప్పందానికి పాల్పడుతున్నారు. నియంత్రణ రేఖ వెంబడి భారత పోస్టులే లక్ష్యంగా పాక్ రేంజర్లు కాల్పులకు పాల్పడుతున్నారు. వరుసగా ఎనిమిదో రోజు రాత్రి ఎల్‌వోసీ వెంబడి కాల్పులు జరిపారు.

# బస్సును ఢీకొట్టిన బైక్.. తెగిన వ్యక్తి చేయి



**ముంబై ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ**
బైక్‌పై వెళ్తున్న వ్యక్తి బస్సును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతడి చేయి బస్సు చక్రాల కింద పడి నలగడంతోపాటు తెగిపోయింది. ఇది చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. ఆ వ్యక్తిని వెంటనే హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం 9.30 గంటల సమయంలో ఒక వ్యక్తి బైక్‌పై వెళ్తున్నాడు. అంధేరిలోని బైలేన్ నుంచి సడన్‌గా మెయిన్ రోడ్డులోకి ప్రవేశించాడు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) నడిపే బస్సును అతడు ఢీకొట్టాడు.కాగా, ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి ఎడమ చేయి బస్సు వెనుక చక్రం కింద పడింది. అది నలిగిపోవడంతో పాటు తెగిపోయింది. అక్కడున్న వారు ఇది చూసి షాక్ అయ్యారు. 35 ఏళ్ల ఇస్మాయిల్ సూరత్‌వాలాగా గుర్తించిన అతడ్ని వెంటనే హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. బీఎంసీ బస్సును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# ఉగ్రవాద సంస్థలతో పాక్ సంబంధాలు నిజమే

## బిలావల్ భుట్టో



**న్యూఢిల్లీ ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ**
ఉగ్రవాదుల విషయంలో పాకిస్థాన్ మరోసారి నిజాలు వెళ్లగక్కింది. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు నిజమేనంటూ ఆ దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ బిలావల్ భుట్టో అంగీకరించారు. ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం, నిధులు సమకూర్చడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని స్వయంగా ఆ దేశ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవలే అంగీకరించిన విషయం తెలిసిందే. తాజాగా బిలావల్ భుట్టో కూడా ఇదే విషయాన్ని అంగీకరించారు.రక్షణ మంత్రి చెప్పిన ప్రకారం.. పాక్‌కు గతం ఉందనేది రహస్యం కాదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. దాని ఫలితంగా పాక్ చాలా నష్టపోయిందన్నారు. ఆ పరిణామాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి అంతర్గత సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. పాకిస్థాన్ తీవ్రవాద చరిత్ర తిరస్కరించలేనిదని వ్యాఖ్యానించారు. అయితే, అది తమ దేశ చరిత్రలో ముగిసిన అధ్యాయమని.. ఒక దురదృష్ట భాగం అని పేర్కొన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత వృద్ధమహిళ కన్నుమూత



**బ్రెజిల్ ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ**
ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా పేరొందిన సిస్టర్ ఇనా కనబారో లుకాస్ ( తాజాగా కన్నుమూశారు. బ్రెజిల్ కు చెందిన ఆమె 116 ఏళ్ల వయసులో గురువారం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని బ్రెజిల్ అధికారులు వెల్లడించారు. 117వ పుట్టినరోజుకు కొన్ని రోజుల ముందే ఆమె మరణించినట్లు తెలిపారు.దక్షిణ బ్రెజిల్‌లోని రియో గ్రాండ్ దు సుల్ రాష్ట్రంలో 1908, మే 27న లుకాస్ జన్మించారు. తన 20వ ఏట కేథలిక్ నన్ (సన్యాసిని)గా మారారు. వృద్ధాప్య సమస్యల కారణంగా కాసెరోస్‌లోని శాంటా కాసా డి మిసెరికార్డియా ఆసుప్రతిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కనబారో లుకాస్‌కు ఫుట్‌బాల్ క్రీడ అంటే చాలా ఇష్టం. శతాధిక వయసులోనూ ఆమె ఆ క్రీడ పట్ల ఆసక్తి చూపేవారు. దీంతోకుటుంబ సభ్యులు కనబారో లుకాస్ పుట్టినరోజును స్పోర్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ స్టేడియం, పోర్టో అలెగ్రే ఫుట్‌బాల్ టీమ్ థీమ్ కేక్‌తో సెలబ్రేట్ చేసేవారు. కనబారో లుకాస్ మరణవార్త తెలుసుకున్న పలువురు సంతాపం తెలుపుతున్నారు.

# హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

## 8న ప్రారంభించనున్న సీఎం రేవంత్



**హైదరాబాద్, ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ**
హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

# ఇంకా చెలామణిలో రూ.6,266 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు



**న్యూఢిల్లీ ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రూ.2000 నోట్లను రెండేళ్ల కిందట ఉపసంహరించింది. అయినప్పటికీ రూ.6,266 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు ఇంకా చెలామణిలో ఉన్నాయి. 2023 మే 19న రూ.2000 నోట్లు వెనక్కి తీసుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది. ఆ ప్రకటన నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2,000 నోట్లు చెలామణిలో ఉన్నట్లు ఆర్బీఐ పేర్కొంది. అయితే 2025 ఏప్రిల్ 30 నాటికి ఇంకా రూ. 6,266 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు చెలామణిలో ఉన్నట్లు వెల్లడించింది.కాగా, 2023 మే 19 నాటికి చెలామణిలో ఉన్న రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2,000 నోట్లలో 98.24 శాతం తిరిగి వచ్చాయని ఆర్బీఐ తెలిపింది. అలాగే ఈ నోట్లను అన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి లేదా మార్చుకునేందుకు 2023 అక్టోబర్ 7 వరకు అవకాశం ఇచ్చినట్లు పేర్కొంది. మరోవైపు 2023 అక్టోబర్ 9 నుంచి 19 ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో రూ.2,000 నోట్లను స్వీకరిస్తున్నట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. వ్యక్తులు, సంస్థలు తమ బ్యాంకు ఖాతాల్లో ఈ నోట్లను జమ చేసుకోవచ్చని పేర్కొంది. ప్రజలు తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు ఆర్బీఐ జారీ చేసిన ఏ కార్యాలయానికైనా పోస్ట్ ద్వారా రూ.2000 నోట్లను పంపవచ్చని స్పష్టం చేసింది.

# సిక్కు ఆర్మీ సైనికులకు రెచ్చగొట్టేలా..
# ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ సందేశం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ**
ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ మరోసారి వివాదస్పద వీడియో సందేశం ఇచ్చాడు. భారత సైన్యంలోని సిక్కు జవాన్లను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్‌తో భారత్ యుద్ధం చేస్తే సిక్కు సైనికులు పోరాడవద్దని విజ్ఞప్తి చేశాడు. సిక్కులకు, ఖలిస్థాన్‌కు పాకిస్థాన్ 'స్నేహపూర్వక' దేశమని పేర్కొన్నాడు. 'భారతదేశం పాకిస్థాన్‌పై దాడి చేస్తే, అది భారతదేశానికి, ప్రధాని మోదీకి చివరి యుద్ధం అవుతుంది. భారతదేశం వైపు ఉన్న పంజాబీలు పాకిస్థాన్ సైన్యానికి లంగర్‌గా పనిచేస్తారు' అని ఆ వీడియోలో అన్నాడు.కాగా, సిక్కు సైనికులకు పాకిస్థాన్ శత్రువు కాదని పన్నూన్ తెలిపాడు. పంజాబ్‌ను విముక్తి చేసిన తర్వాత పొరుగుదేశం అవుతుందని చెప్పాడు. 'ఇప్పుడు నరేంద్ర మోదీ యుద్ధానికి నో చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. పాకిస్థాన్‌తో పోరాడకండి. పాకిస్థాన్ మీ శత్రువు కాదు. సిక్కు ప్రజలకు, ఖలిస్థాన్‌కు పాకిస్థాన్ స్నేహపూర్వక దేశంగా



ఉంటుంది. మనం పంజాబ్‌ను విముక్తి చేసిన తర్వాత, పాకిస్థాన్ మన పొరుగు దేశం అవుతుంది' అని అన్నాడు. పహల్గామ్‌లో హిందువుల ఊచకోత వెనుక మోదీ ప్రభుత్వం ఉందని పన్నూన్ ఆరోపించాడు.

# మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

## వంద పాకిస్థాన్‌లు వచ్చినా ఏమీ చేయలేవు
## అమరావతి సభలో లోకేశ్ ఉద్వేగపూరిత ప్రసంగం

**అమరావతి, ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ**
ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది.



అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్టులకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థయిర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు.

# రోజులో 12 గంటలు పబ్‌జీ ఆడిన యువకుడు..

## పాక్షిక పక్షవాతంతో ఆసుపత్రిపాలు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 02 ప్రజా స్వేచ్ఛ**
ఒక యువకుడు రోజులో 12 గంటలపాటు మొబైల్ ఫోన్‌లో వీడియో గేమ్స్ ఆడాడు. ఒంటరిగా గదికే పరిమితమైన అతడు పబ్‌జీ గేమ్‌కు బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో అనారోగ్యానికి గురయ్యాడు. పాక్షిక పక్షవాతం రావడంతో ఆసుపత్రి పాలయ్యాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. నడవలేక, మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది పడుతున్న బాలుడ్ని ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు.కాగా, మొబైల్ గేమ్స్‌కు బానిసైన ఆ యువకుడు స్కూల్‌కు వెళ్లకుండా ఏడాదిగా ఒంటరిగా రూమ్‌లో ఉంటున్నాడని డాక్టర్లు తెలుసుకున్నారు. రోజులో 12 గంటలపాటు అతడు పబ్‌జీ ఆడుతున్నట్లు తెలిసి షాక్ అయ్యారు. పాక్షికంగా పక్షవాతం వచ్చిన ఆ బాలుడికి అధునాతన నావిగేషన్ టెక్నాలజీతో స్పైన్‌కు సర్జరీ చేసినట్లు తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతమైందని, రోగి బాగా స్పందించాడని డాక్టర్లు వెల్లడించారు. మరోవైపు మితిమీరిన మొబైల్ గేమింగ్ వల్ల కైఫో-స్కోలియోటిక్ వెన్నెముక వైకల్యానికి ఆ బాలుడు గురయ్యాడని ఇండియన్ స్పైనల్ ఇంజూరీస్ సెంటర్ (ఐఎస్ఐసీ) తెలిపింది. వెన్నెముక వైకల్యంతోపాటు మానసిక, సామాజిక ప్రభావం వంటి పలు సవాళ్లతో కూడిన కేసుగా పేర్కొంది.

## సంపాదకీయం

# అమరావతి అద్భుత నగరం కావాలి !

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లూ కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్ధిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷–కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్క్‌లు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

# సమస్యలకు పరిష్కారం చూపే భూభారతి





స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో కేవలం రెండు ఆర్వోఆర్ చట్టాలు మాత్రమే వచ్చాయి. 1948, 1971లలో నాటి పాలకులు తెచ్చిన ఈ చట్టాలు చరిత్రలో నిలిచిపోయాయి. రాష్ట్రంలో ప్రస్తుతం భూ రికార్డులకు ప్రామాణికమైన ఖాస్రా పహాణి, షేత్వార్, సెసాల వంటివి 1948 చట్టం ద్వారానే రూపొందించారు. 1971చట్టం ద్వారా తెచ్చిన భూ రికార్డును తెలిపే 1%–%బి రిజిస్టర్ ఎంతో ఉపయోగకరం. 1948ఆర్వోఆర్ చట్టంలో స్వల్ప మార్పులను చేసి 1971 చట్టాన్ని రూపొందించారు. కొంత ఆలస్యమైనా చట్టాలకు అనుగుణంగా వాటికి రూల్స్‌ను కూడా రూపొందించి అందుబాటులోకి తెచ్చారు. నాటి పాలకులు, అధికారులు ప్రజల కోణంలో నుంచి ఆలోచించి తెచ్చిన చట్టాలు కావడంతో అవి పది కాలాల పాటు ఉన్నాయి. ఈ చట్టాల అమలుతో రెవెన్యూ వ్యవస్థ బలోపేతమైంది. కానీ ధరణి%–%2020 చట్టం ఇందుకు పూర్తిగా భిన్నమైనది. ధరణిలో ఎలాంటి రూల్స్‌ను రూపొందించలేదు. ఇదే కాకుండా ఎలాంటి కొత్త రికార్డును తయారు చేయలేదు. 1971 చట్టం ప్రకారం హక్కుల రికార్డుగా ఉన్న 1%–%బి రికార్డే ఇందులోనూ హక్కుల రికార్డుగా కొనసాగింది. ధరణి పుణ్యమా అని గ్రామ, మండల స్థాయిలో అందాల్సిన సేవలు జిల్లా, రాష్ట్ర రాజధానులకు చేరాయి. రైతుకు ఏ చిన్న సమస్య వచ్చినా సీసీఎల్ఏకు పరుగులు తీయాల్సిన దుస్థితి ఏర్పడింది. ధరణిలో తప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలూ లేవు. అంతేకాదు, ఏ చిన్న భూ సమస్య వచ్చినా కోర్టు మెట్లెక్కాల్సిందే. రాష్ట్రంలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే లక్ష్యంతో రేవంత్‌రెడ్డి సర్కార్ నూతన చట్టం 'భూమి హక్కుల రికార్డు– 2025' భూభారతి తీసుకొచ్చింది. నాటి పాలకులు ధరణి అని పేరు పెడితే, నేటి పాలకులు భూభారతి అని పేరు పెట్టకున్నారు అనుకోవచ్చు. కానీ ఈ చట్టం కోసం దేశంలోని 18 రాష్ట్రాల్లో అమలవుతోన్న ఆర్వోఆర్ చట్టాలను అధికారులు అధ్యయనం చేశారు. రాష్ట్రంలో పరిస్థితులకు అనుగుణంగా రెవెన్యూ చట్టాల్లో తేవాల్సిన మార్పులతో పాటు భూ సంస్కరణలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.సామాన్య రైతులకు అర్థమయ్యేలా, మరోవైపు ఆధునిక టెక్నాలజీతో భూభారతి రూపకల్పన చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూ చట్టాలకు, ఆధునిక టెక్నాలజీకి అనుసంధానంగా ఉండేలా భూభారతిని తీర్చిదిద్దారు. గత ప్రభుత్వం సాదా బైనామాలను క్రమబద్ధీకరిస్తామనడంతో సుమారు 10 లక్షల దరఖాస్తులొచ్చాయి. కానీ ధరణిలో సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం లేదు. ఇదే కాకుండా 2017లో చేసిన భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో వివిధ రకాల భూ సమస్యలున్న సుమారు 18 లక్షల ఎకరాల భూమిని 'పార్టు బి'లో చేర్చి వదిలేశారు. అవి కూడా ధరణికి దూరమయ్యాయి. ఇవే కాకుండా అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ, ఇనాం భూములకు ఓఆర్‌సీ పొందిన, వారసత్వంగా వచ్చిన భూములను సైతం ధరణిలో చేర్చే అవకాశం లేదు. భూభారతిలో ఇలాంటి అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభించనుంది. వీటికి కావాల్సిన విధి విధానాలను కూడా భూభారతిలో రూపొందించారు. జూన్ 2, 2014 కంటే ముందు సాదా బైనామా పద్ధతిలో భూమిని కొనుగోలు చేసి, క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారికి ఆర్డీఓ స్థాయిలో విచారణ చేసి ఈ భూభారతి ద్వారా పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వనున్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు తహసీల్దార్ స్థాయిలోనే విచారణ చేసి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేయనున్నారు. ఇదే తరహాలో హక్కుల రికార్డులో తప్పుల సవరణకు కూడా ఆర్డీఓ, జిల్లా కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. భూభారతిలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లు, జారీ చేసిన పాసు పుస్తకాలు, భూదార్‌పై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవోకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆర్డీవో ఇచ్చిన తీర్పుపై జిల్లా కలెక్టర్‌కి రెండో అప్పీల్ చేసుకునే వెసులుబాటు కూడా కల్పించారు. ఆర్డీవో చేసిన మ్యుటేషన్లు, సాదాబైనామాల క్రమబద్ధీకరణపై అభ్యంతరాలు ఉంటే జిల్లా కలెక్టర్‌కు, జిల్లా కలెక్టర్ తీర్పుపై భూమి ట్రిబ్యునల్‌కు రెండో అప్పీల్‌కు కూడా పోయేలా భూభారతిలో అవకాశాన్ని కల్పించారు. ధరణిలో దగాపడిన వారికి భూభారతిలో అనేక వెసులుబాట్లు కల్పించారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డుల్లో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి ఏడాది పాటు అవకాశం ఇచ్చారు. ప్రభుత్వ భూములకు పాసు పుస్తకాలు జారీ చేస్తే, దాన్ని విచారించి పాసు పుస్తకం రద్దు చేసే అధికారం సీసీఎల్ఎకు ఇచ్చారు. ఆ భూమిని స్వాధీనం చేసుకోవడంతో పాటు తహసీల్దార్, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులను కూడా బనాయించే అవకాశం ఉంటుంది. ఇదే కాకుండా రికార్డులను ట్యాంపర్ చేసినా, నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు జారీ చేసినా అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోనున్నారు. అవసరమైతే వారిని సర్వీసు నుంచి తొలగించే ప్రమాదం కూడా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా భూ సమస్యలకు సంబంధించి పేదలు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు న్యాయ సేవా సంస్థలు, ఇతర సంస్థల ద్వారా ఉచిత న్యాయ సాయం కూడా అందించనున్నారు. భూభారతి చట్టంతో పాటు ఏకకాలంలో రూల్స్‌ను కూడా తెచ్చి ప్రభుత్వం మంచి పని చేసింది. ఇదే విధంగా రెవెన్యూ ట్రిబ్యునల్స్‌ను కూడా మూడంచెలలలో ఏర్పాటు చేస్తే భూభారతి లక్ష్యం నూరు శాతం నెరవేరనుంది. ప్రభుత్వం వెంటనే ఆ దిశగా ఆలోచన చేస్తే సివిల్ కోర్టులతో సంబంధం లేకుండా జిల్లా స్థాయిలోనే అన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# ఎట్టకేలకు ..

జనాభా లెక్కల సేకరణలో కులగణననూ చేపట్టాలని కేంద్ర మంత్రివర్గం బుధవారం నిర్ణయం తీసుకుంది. అసలు చేయకుండా ఉండడం కంటె ఆలస్యంగానైనా చేయడం మంచిది (లేట్ ఈజ్ బెటర్ దేన్ నెవర్) అన్న సామెత ఇందుకు సరిగ్గా సరిపోతుంది. ఎన్నో ఏళ్లుగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నా ఎప్పటికప్పుడు ఏవేవో సాకులు చెప్పి దాన్ని తోసిపుచ్చుతూ వచ్చిన కేంద్ర పాలకులు ఇప్పటికి దేశవ్యాప్త కులగణనకు ఆమోదం తెలిపారు. సాధారణ జనగణనలో సేకరిస్తున్న షెడ్యూల్డు కులాలు, తరగతుల వారివి తప్ప ఇతర వెనుకబడిన తరగతులవారి వివరాలు ఆ విధంగా రావడంలేదు. వారికి సంబంధిచిన వాస్తవ సమాచారం అధీకృతంగా రావడం అవసరం. కులానికి, విద్యా సామాజికార్థిక అభివృద్ధికీ గల సంబంధాన్ని తెలుసుకోవడానికి కులగణన దోహదపడుతుంది. దేశ ప్రజలందరికీ సంబంధిచిన వివరాలన్నీ ఉంటేనే విధాన రూపకర్తలు అభివృద్ధికి తగిన ప్రణాళికలు, పథకాలు రూపొందించడం సాధ్యమవుతుంది. అంతేగాక ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రభావం వివిధ తరగతులపై ఎలా వుందన్నదీ విదితపడుతుంది. కాబట్టి శాస్త్రీయమైన రీతిలో ఎస్సీ ఎస్టీలతో సహా ఒబిసిల వివరాలతో దేశవ్యాప్త జన గణన నిర్వహించడం ఎంతో అవసరం. ఇప్పటికే బీహార్, కర్ణాటక, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు కులగణన చేపట్టాయి. ఆ వివరాలకున్న చట్టబద్ధతపై సందేహాలున్నా ఆయా రాష్ట్రాల్లో సంబంధిత కులాలకు చెందిన ప్రజల స్థితిగతులు తెలుసుకోవడానికవి దోహదపడ్డాయన్నది నిర్వివాదాంశం. దేశవ్యాప్తంగా కుల గణనకు కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం తమ విజయమేనని ప్రతిపక్షాలు ప్రకటనలు చేశాయి. కేంద్రాన్ని కులగణనకు తలొగ్గేలా చేయడంలో ఒకవిధంగా అవి సఫలీకృతమయ్యాయని భావించవచ్చు. తొలుత బీహార్‌లో కుల గణన జరగడానికి, ఇప్పుడు దేశవ్యాప్త కులగణనకు కేంద్రం ఒప్పుకోవడానికి ప్రతిపక్షాల ఆందోళనలు, విస్తృత ప్రజాభిప్రాయమూ పని చేశాయనిపిస్తోంది. కొన్ని




రాష్ట్రాలు కులగణను రాజకీయ సాధనంగా వాడుకున్నాయని, కుల గణన నిర్ణయం కేంద్ర ప్రభుత్వం సమాజం, దేశ విలువలు, ప్రయోజనాలకు కట్టుబడి ఉందని నిరూపిస్తుందనీ మంత్రి అశ్వనీ వైష్ణవ్ చెప్పిన మాటలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. గడచిన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఈ విషయం ఎవరు ప్రస్తావించినా ప్రతిపక్షాలు దేశంలో కులచిచ్చు పెడుతున్నాయని మోడీ–షా ద్వయం మొదలుకొని బిజెపి ఛోటా నాయకుల వరకూ ఎదురుదాడి చేసిన సంగతి ప్రజలకెరుకే! ఇన్నాళ్లూ తిరస్కరిస్తూ వస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఏ జ్ఞానోదయం కలిగి ఈ హఠాత్ నిర్ణయం తీసుకుందో అమాత్యవర్యులు సెలవివ్వలేదు. త్వరలో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఇందుకు ఒక ప్రధాన కారణమని ఇప్పటికే చాలా కథనాలు వచ్చాయి. అంతేగాక పహల్గాం ఉగ్ర దాడి అనంతర పరిస్థితుల నేపథ్యం కూడా విస్మరించరానిదని ఇంకొన్ని విశ్లేషణలు వచ్చాయి. దేశంలో జనగణన 2021లో జరగవలసి వుంది. ఆ ప్రక్రియ 2020లోనే ప్రారంభం కావలసి వుండగా కోవిడ్ అనంతరం చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కోవిడ్ పోయి నాలుగేళ్లయినా జనగణన ఊసే లేకపోవడం కేంద్రం చిత్తశుద్ధి లేమికి నిదర్శనం. వాస్తవానికి వలస పాలనాకాలం నుండి దేశంలో ప్రతి పదేళ్లకోసారి జనగణన జరుగుతోంది. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సైతం 1941 జనగణన కొన్ని పరిమితులతో నిర్వహించారు. స్వతంత్ర భారత దేశంలో ప్రతి దశాబ్దానికీ జనగణన సాగింది. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వమే ఇలా వాయిదా వేస్తూ రావడం విచారకరం. గడచిన పదేళ్ల కాలంలో వివిధ గణాంకాలు, సర్వేల విషయంలో ఈ ప్రభుత్వ తీరు వేరుగా ఉంది. ఆయా గణాంక సేకరణలో ప్రాతిపదికల మార్పు గానీ వివిధ సర్వేల ఫలితాలను తొక్కిపట్టడం లేదా వక్రీకరించడం ఒక విధానంలానే సాగుతోంది. దాని కొనసాగింపుగానే 2021 జనగణన కూడా జాప్యం జరుగుతోందన్నది జనవాక్యం. ఇప్పుడు కులగణన చేయాలన్న నిర్ణయం వెలువడింది కనుక ఆలస్యం చేయకుండా దేశవ్యాప్త జనగణన చేపట్టడం అవశ్యం!

# కులగణనలో తెలంగాణను మోడల్‌గా తీసుకోండి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సీడబ్ల్యూసీ ఏకగ్రీవ తీర్మానం
-హాజరైన అగ్రనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక, తెలంగాణ,
-హిమాచల్ ప్రదేశ్ సీఎంలు రేవంత్, సుఖ్వీందర్ సింగ్
-మూడు అంశాలపై తీర్మానాలు
-కులగణనపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రజెంటేషన్
-సీడబ్ల్యూసీ అభినందనలు

**ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ**

దేశవ్యాప్తంగా చేపట్టబోయే కులగణనలో తెలంగాణను కేంద్ర ప్రభుత్వం మోడల్‌గా తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఏకగ్రీవ తీర్మానం చేసింది. శుక్రవారం నాడిక్కడ అక్బర్ రోడ్‌లోని ఏఐసీసీ ఓల్డ్ ఆఫీస్‌లో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో సీడబ్ల్యూసీ భేటీ జరిగింది. ఈ సమావేశంలో అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలతో పాటు ఏఐసీసీ శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్, తెలంగాణ నుంచి సీడబ్ల్యూసీలో సభ్యులుగా ఉన్న మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్. రఘువీరారెడ్డి పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ సుమారు రెండు గంటల వరకు సాగింది. ఈ భేటీలో పహల్గాం ఉగ్రదాడికి కారణమైన పాకిస్తాన్ బలమైన రిప్లై ఇవ్వడం, ఓబీసీ కులగణన, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం క్యాప్‌ను ఎత్తి వేయాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ దిశలో పలు తీర్మానాలు చేశారు. టెర్రరిస్ట్‌లకు అండగా నిలుస్తున్న పాకిస్తాన్‌పై కేంద్రం ఏ చర్య తీసుకున్నా ..అందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఉంటుందని సీడబ్ల్యూసీలో తీర్మానం చేశారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిన కుల గణనను కేంద్రం పరిగణనలోకి తీసుకొని దేశ వ్యాప్త కులగణన చేపట్టాలని మరో తీర్మానం చేశారు. వీటితో పాటు రిజర్వేషన్లపై ఉన్న క్యాప్‌ను 50 శాతానికి పరిమితం చేయకుండా, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించారు.

**కులగణనపై ప్రధానచర్చ..**

కుల గణనపై ప్రధానంగా చర్చించినట్టు సీడబ్ల్యూసీ మీటింగ్‌లో పాల్గొన్న నేతలు మీడియాకు తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తర్వాత ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు కులగణన జరగాలనే డిమాండ్ ను కేంద్రం ముందు పెట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూనే.. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కులగణన మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని తీర్మానం చేసినట్టు చెప్పారు. కేవలం కులగణనపై కేంద్రం ఫోకస్ పెట్టకుండా తెలంగాణ ఫార్మాట్ లో ఆర్థికం, రాజకీయం, సామాజిక, విద్య తదితర అన్ని అంశాలపై సమగ్ర సర్వే చేయాలన్నారు. పుల్వామా ఘటనపై కూలంకషంగా చర్చించినట్టు చెప్పారు. ఇన్నిరోజులు అయినప్పటికీ ఉగ్రవాదులకు అండగా నిలుస్తోన్న పాకిస్తాన్ పై చర్యలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందన్నారు. ఈ ఉగ్రదాడిపై నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్‌కు ప్రధాని రాకుండా అమిత్ షాను సమావేశానికి పంపడాన్ని కాంగ్రెస్ ఖండిస్తుందని స్పష్టం చేశారు. ప్రధానికి దేశ భద్రత కంటే ముఖ్యమైన సమావేశం ఇంకేముందో దేశ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై చర్చ జరిగిందని వెల్లడించారు.

**కుల గణనపై సీఎం రేవంత్ ప్రజెంటేషన్ : ప్రశంసించిన సీడబ్ల్యూసీ**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. కుల గణనలో అవలంబించిన విధానాన్ని పార్టీ అగ్రనేతలు, సీడబ్ల్యూసీ నేతలకు వివరించారు. పౌర సమాజం, మేధా వులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాల లీడర్లను ప్రక్రియ లో భాగస్వాముల్ని చేసినట్టు చెప్పారు. ఫైనల్‌గా వివిధ రాష్ట్రాలు అను సరించిన విధానాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం సుమారు 75 ప్రశ్నలతో ఫార్మాట్ కాపీని సభ్యులందరికీ అందజేశారు. అధికారులతో అంతర్గత కసరత్తు కాకుండా బహిరంగంగా ప్రజల నుంచి వివరాలు సేకరించామన్నారు. అలా కులగణన నమోదులో పారదర్శకత, ఆర్థిక, సామాజిక, విద్యా, రాజకీయ అంశాలను పొందుపరిచిన వివరాలను తెలిపారు. సర్వేను కచ్చితంగా అమలు చేయడానికి, లక్ష మందికి పైగా శిక్షణ పొందిన సిబ్బందిని ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లను నియమించా మన్నారు. మొత్తం 94,261 ఎన్యుమరేషన్ బ్లాక్ లుగా విభజించిందని, ప్రతి బ్లాక్‌కు సుమారు 150 గృహాలను కవర్ చేసేలా మార్క్ చేసి ప్రజల నుంచి సమాచారం సేకరించినట్టు తెలిపారు. 50 రోజుల్లో సర్వే పూర్త యిందని, పట్టణాలు విస్తరించడంతో పాటు వలసలు ఉండడంతో కొత్తగా ఎన్యుమరేషన్ బ్లాక్స్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని వివరించారు. మొత్తం రెండు దశల్లో ఈ సర్వేను పూర్తి చేసి, పూర్తి వివరాలను డేటా రూపంలో రికార్డు చేసినట్టు వెల్లడించారు. అగ్రనేత రాహుల్ గాంధీ సూచనలు, సలహాలతో.. ఈ ఏడాది ఫిబ్రవరి 2న తెలంగాణ క్యాబినెట్ ఈ కుల గణనకు ఆమోదం తెలిపిందని, 16వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టినట్టు చెప్పారు. అయితే దేశంలోనే తొలిసారి తెలంగాణ ప్రభు త్వం విజయవంతంగా చేపట్టిన కుల గణనను అగ్రనేతలు ప్రశంసించారు. పారదర్శకంగా తెలంగాణ ప్రభుత్వం అనుసరించిన పద్ధతిని ఫాలో కా వాలని తీర్మానం చేశారు. జాతీయ స్థాయిలో చేసే కులగణనలో తెలంగా ణ మోడల్‌ని కేంద్ర ప్రభుత్వం ఫాలో కావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

**తెలంగాణ కుల గణన సామాజిక విప్లవానికి నాంది: రేవంత్ ట్వీట్**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీడబ్ల్యూసీ భేటీ అనంతరం సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. జన గణనలో కుల గణనకు తెలంగాణ మోడల్ ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సీడబ్ల్యూసీ తీర్మానం చేసినట్టు వెల్లడించారు. 'నాలుగు గోడల మధ్య.. నలుగురి ఆలోచనలతో కాకుండా.. మొత్తం పౌర సమాజం మమేకమైందన్నారు. తెలంగాణ మేధావులతో సలహాలు, సూచనలు స్వీకరించి శాస్త్రీయంగా కులగణన చేపట్టాం. ఇది ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది. ఈ విషయంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవడం గర్వంగా ఉంది. అత్యద్భుతంగా, అత్యంత పారదర్శకంగా కుల గణన నిర్వహించి తెలంగాణ ప్రతిష్టను దేశ స్థాయిలో చాటిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా మరొక్కసారి నా అభినందనలు.' అని ట్వీట్ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లపై కీలక అప్డేట్ ఇచ్చిన మంత్రి



**హైదరాబాద్: ప్రజా స్వేచ్ఛ**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఇందిరమ్మ ఇళ్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితా ఇన్‌ఛార్జి మంత్రుల ఆమోదం పొందాలన్నారు. ఇళ్ల విస్తీర్ణం 600 చదరపు అడుగులు మించకూడదన్నారు. ప్రతి నియోజకవర్గంలో పట్టణప్రాంతంలో 500 ఇండ్లు నిర్మించాలని తెలిపారు. ఈ నెల 5 నుంచి 20 వరకు 28 మండలాల్లో భూభారతి సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# వియత్నాంకు చేరిన బుద్ధుని పవిత్ర అవశేషాలు



**బషీర్ బాగ్, ప్రజా స్వేచ్ఛ**

ఐక్యరాజ్యసమితి వేసక్ దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజల దర్శనం, ఆరాధన కోసం బుద్ధుని పవిత్ర అవశేషాలు వియత్నాంకు చేరుకున్నాయి. మొదట ఉత్తరప్రదేశ్లోని సారనాథ్ ని ఒక విహారంలో ప్రతిష్టించబడిన ఈ అవశేషాలను గురువారం ప్రత్యేక భారత వైమానిక దళ విమానంలో వియత్నాంకు తరలించారు. ఈ ప్రదర్శన మే 2 నుండి మే 21, 2025 వరకు జరుగుతుంది. అవశేషాలను వెంబడించిన భారత ప్రతినిధి బృందానికి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు మరియు మైనారిటీ వ్యవహారాల మంత్రి శ్రీ కిరెన్ రిజిజు నాయకత్వం వహించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, అనేక మంది అధికారులు ఉన్నారు. చేరుకున్న తర్వాత, ప్రతినిధి బృందం, పవిత్ర అవశేషాలకు గొప్ప గౌరవప్రదమైన స్వాగతం లభించింది. మంత్రి రిజిజు సోషల్ మీడియాలో తన ఆలోచనలను పంచుకుంటూ, "బుద్ధుని పవిత్ర అవశేషాలను వియత్నాంకు తీసుకువెళుతున్న ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించడం వినయంగా ఉందన్నారు. ఇది ఆత్మను తాకే అనుభవం" అని పేర్కొన్నారు. "శాంతి, కరుణ, సామరస్యంతో కూడిన ఈ పవిత్ర ప్రయాణంలో సన్యాసులు, కందుల దుర్గేష్ అధికారులు చేరారని అని ఆయన అన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ఇందోజు రమేష్

**కల్లూరు ప్రజా స్వేచ్ఛ**



కల్లూరు మండల నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గురువారం కల్లూరు పట్టణంలో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశం లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ చలువాది నగేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కల్లూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఇందోజు రమేష్, సెక్రటరీ కిన్నెర ఆనందరావు, ట్రెజరర్ దారా శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రాయల మురళీధర్ రావు లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీనీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ సేవా దృక్పథంతో అనేక కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గంగుల నారాయణరావు, రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల. అచ్యుతరావు, గులివెందుల. అప్పలనాయుడు, గుర్రం చిన్న శీను ,అనుమోలు. వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, పసుమర్తి రాంబాబు, అనుమోలు మురళి, అనుమోలు శ్రీనివాసరావు,మాజీ అధ్యక్షులు కొప్పరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ యాదాద్రి భువనగిరిజిల్లా అధ్యక్షుడిగా గౌర బీరప్ప

**ప్రజా స్వేచ్ఛ,యాదాద్రి భువనగిరి జిల్లా,**

రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ ఎల్ డి) పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన గౌర బీరప్ప నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో నన్ను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో స్కాలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశ్వవిద్యాలయాల సమస్యల పైన అనేక రకాల పోరాటాలు చేశానని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశానని అన్నారు. చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ



విధేయుడిగా ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆహ్వానం మేరకు గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కోఆర్డినేటర్ గా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశానని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు పట్టించుకోకపోవడం, ప్రాధాన్యతను ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీని విడాల్సి వచ్చిందని అన్నారు. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ ఆహ్వానం మేరకు ఆర్ ఎల్ డి పార్టీలో చేరానని తెలిపారు. నన్ను గుర్తించి నాకు రాష్ట్ర అధికార ప్రతినిధి గా, జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. జిల్లాలోని అన్ని మండలాలలో, గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# విధి నిర్వహణలో భాగంగా పోలీసు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్






## ఐ జి చంద్రశేఖర్ రెడ్డి

**ప్రజా స్వేచ్ఛ మే 2 మెదక్ జిల్లా ప్రతినిధి (రాము)**

విధి నిర్వహణలో భాగంగా పోలీస్ సిబ్బందికి ప్రతి సంవత్సరం ఫైరింగ్ ప్రాక్టీస్ ఉంటుంది అని ఐ జి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఫైరింగ్ రేంజ్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ సిబ్బంది ఫైరింగ్ చేయుటకు సిద్దిపేట జిల్లాలోని రాజగోపాల్పేట్ వద్ద ఉన్న ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ ప్రాక్టీస్ కు వెళ్లేవారని, ఇప్పుడు ఇక్కడ చూట్టుప్రక్కల చేస్తే రాళ్లు రప్పలతో ఉన్న దానిని కూడా ఎంతో అద్భుతంగా తీర్చి దిదినందుకు కృషి చేసిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిని





అభినందించారు. అంతేగాక జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక శ్రద్ధ వహించి పోలీస్ సిబ్బందికి ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుకు భూమిని కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఫైరింగ్ రేంజ్ లో రేంజ్ డిసిప్లేన్ పాటించాలని అన్నారు. ప్రజలకు సేవలు అందించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు ఆయుధం, నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీయస్పి ఎస్.వెంకట్ రెడ్డి, మరియు మెదక్ డీయస్పీ, ప్రసన్న కుమార్ మరియు సీఐ లు మరియు ఎసై లు, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**ప్రజా స్వేచ్ఛ మే 2 పటాన్ చేరు ప్రతినిధి**

పటాన్ చేరు కాలనీల అభివృద్ధిలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు ప్రభుత్వానికి తోడ్పాటు అందించడంతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని రావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శాంతినగర్ శ్రీ నగర్ జంట కాలనీల యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూనాడు కాలుష్యానికి చిరునామాగా నిలిచిన పటాన్చెరు పట్టణం నేడు శరవేగంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, నర్రా బిక్షపతి, కాలనీ అధ్యక్షులు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం దగ్ధం

**దుబ్బాక -ప్రజా స్వేచ్ఛ**

ఇంటి బయట నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి దగ్ధం చేసిన ఘటన దుబ్బాక పురపాలికలోని చెల్లాపూర్ వార్డులో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది, దుబ్బాక ఎస్సై వి. గంగరాజు తెలిపిన వివరాలు... చెల్లాపూర్ గ్రామానికి చెందిన కూలీ పని చేసే రాళ్లపేట శివ దినేష్ తన టీవీఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనాన్ని రోజు మాదిరిగానే గురువారం రాత్రి ఇంటి బయట నిలిపి ఉంచాడు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు ఇంటి బయట పెద్ద శబ్దం రావడంతో కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూడగా. ద్విచక్ర వాహనం మంటల్లో దగ్ధమవుతుంది. వెంటనే కుటుంబ సభ్యులు నీళ్లు పోసి మంటలను ఆర్పి వేసే ప్రయత్నం చేశారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయింది. గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే తమ ద్విచక్ర వాహనాన్ని దగ్ధం చేశారని ఆరోపిస్తూ, బాధితుని తల్లి లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## ఎం ఐ జి కాలనీ సమస్యలపై ఎంపీ ని కలిసిన నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్



**ప్రజా స్వేచ్ఛ మే 02 శేరిలింగంపల్లి ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎం ఐ జి కాలనీవాసుల సమస్యలపై మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు ను కలిసిన నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ శేర్లింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు, శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు తోపుకొండ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిహెచ్ఎల్ ఎంఐజి కాలనీ వాసులతో కలిసి ఈరోజు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ని కలిసి బీహెచ్ఈఎల్ నిర్మించతలపెట్టిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని యాజమాన్యంతో మాట్లాడి అట్టి నిర్మాణాన్ని నిలిపివేసి అందరికీ ఆమోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని ఎంపీ కి విన్నవించుకోవడం జరిగింది ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రఘునందన్ రావు బిహెచ్ఎల్ సందర్శించి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని తప్పకుండా ఎంఐజి వాసులకు న్యాయం జరిగే విధంగా మాట్లాడుతానని మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నారాయణరావు,జనార్దన్ రెడ్డి, రాములు,పెంటయ్య గౌడ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజా స్వేచ్ఛ మే 2 బైంసా ప్రతినిధి**

విద్యుత్ వినియోగదారులు రైతులు వర్షాకాలం విద్యుత్ వినియోగంపై జాగ్రత్తగా ఉండాలని బైసా ఎపి నగర్ కాలనీ లైన్మెన్ గంగా కిషన్ సూచించారు, శుక్రవారం వర్షాకాలంలో విద్యుత్ వినోద దారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల వాల్ పోస్టర్లను ప్రధాన వీధుల్లో అతికించి ప్రజలకు అవగాహన కల్పించారు, తెగిపడిన విద్యుత్ తీగలో వర్షాల కారణంగా విరిగిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవడం వలన ప్రమాదాలు సంభవిస్తాయన్నారు, పంటకోత సమయంలో హార్వెస్టర్లను ఉపయోగించేటప్పుడు విద్యుత్ తీగల తగలకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, ప్రమాదాలు గురైన వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైన్మెన్ సిందే

## ఉత్తమ ఉద్యోగులకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుంది

-పలుసా శంకర్ గౌడ్ సాహితీ కళ వేదిక జిల్లా అధ్యక్షుడు



**ప్రజా స్వేచ్ఛ మే 02 వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఉద్యోగులను అధికారులు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. వనపర్తి ఆర్టీసీ డిపోలో కండక్టర్,సీఆర్సీ గా పనిచేసి ఇటీవల రిటైర్డ్ అయిన వి.శ్రీనివాసులు ను సాహితీ కళా వేదిక ప్రతినిధులు శుక్రవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ముప్పై ఒక్క సంవత్సరాల పాటు ఆర్టీసీ లో శ్రీనివాసులు ఉద్యోగ విధులను చిత్తశుద్ధితో పనిచేసి సంస్థ అభ్యున్నతికి తన వంతు కృషి చేయడమే గాక పలు రివార్డులు అధికారుల ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. ఎన్నోసార్లు తన విధులలో టార్గెట్ కు మించిన ఆదాయాన్ని తీసుకువచ్చిన విషయాన్ని శంకర్ గౌడ్ గుర్తు చేశారు.ఈనాటి కార్యక్రమంలో ప్రతినిధులు సూర చంద్ర శేఖర్, గణేశ్ కుమార్,రిటైర్డ్ ఏంఈఓ శ్రీనివాస్ గౌడ్,డి.రాములు, బైరోజు చంద్ర శేఖర్,సాయి దరహాస్,తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు :



## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజా స్వేచ్ఛ మే 02 సంగారెడ్డి ప్రతినిధి**

కలెక్టరేట్ కార్యాలయంలో నీట్ పరీక్షపై రెవెన్యూ,పోలీసు శాఖల అధికారులతో నీట్ పరీక్ష సన్నాహక సమావేశం నిర్వహించారు.సంగారెడ్డి లోని బాలుర జూనియర్ కళాశాలలో నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుమాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఏడు పరీక్షా కేంద్రాల్లో 3,320 విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్పోర్ట్, సైన్ బోర్డులు, తాగునీరు, పార్కింగ్, టాయిలెట్, వైద్య శిబిరాలు పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరా,వీడియోగ్రఫీ, బయోమెట్రిక్ అటెండెన్స్ లు ఉన్నందువల్ల పరీక్షకు హాజరై విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ముందే చేరుకోవాలని ఉదయం 11 గంటల నుంచి 1:30 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు అనుమతి ఇస్తారన్నారు. 1: 30 అనంతరం గేట్లు మూసివేస్తారన్నారు.పరీక్ష రాయబోయే విద్యార్థులు హాల్ టికెట్, ఐడి ప్రూఫ్, ఫోటో, తీసుకొని పరీక్షా కేంద్రానికి రావాలన్నారు. హాల్ టికెట్ పైన ఉన్న సలహా సూచనలు తప్పక పాటించాలన్నారు.విద్యార్థులు మొబైల్ ఫోన్,వాచ్, ఆభరణాలు,ఎలక్ట్రానిక్ వస్తువులు,పెన్నులు, పెన్సిల్ లాంటివి పరీక్షా కేంద్రాలలో తీసుకురావడానికి అనుమతి లేదన్నారు. విద్యార్థులు వేసవి దృశ్య వదులుగా ఉన్న దుస్తులు ధరించాలని సూచించారు.ఈ సమావేశం లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## తప్పులు లేకుండా ఓటరు



## జాబితాను సరి చేయాలి

-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు.

**ప్రజా స్వేచ్ఛ మే 2 సంగారెడ్డి ప్రతినిధి**

శుక్రవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో ఏ ఈ ఆర్ ఓ లు , బిఎల్ఓ లతో జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. తప్పులు లేకుండా ఓటర్ జాబితాను తయారు చేయాలన్నారు ఓటర్ జాబితా తప్పొప్పుల సవరణకు ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు ఓటర్ జాబితా నుంచి తొలగింపునకు ఫామ్7, చిరునామా మార్పు, పేరులో తప్పొప్పులు లాంటివి ఫామ్ 8 లను పరిశీలించి పూర్తి చేయాలన్నారు ఒకే కుటుంబంలో ఉండే, ఒకే గేటెడ్ కమ్యూనిటీ లో ఉండే వారందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో

# బిజినెస్

## పాక్ ఆంక్షలు.. ఎయిర్ ఇండియాకు రూ.వేల కోట్ల నష్టం..!



పెహల్‌గామ్ ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో.. భారత్‌కు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కు భారీ నష్టం వాటిల్లనుంది. ఏడాదికి ఏకంగా 600 మిలియన్ డాలర్లు (రూ.5 వేల కోట్లు) నష్టం వాటిల్లుతుందని అంచనా. ఈ మేరకు జాతీయ మీడియాలో వరుస కథనాలు వెలువడుతున్నాయి.గత నెల 22న పెహల్‌గామ్‌లోని మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ దాడిలో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. దాయాది దేశంపై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం ప్రతీకార చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో భారత విమానయాన సంస్థలకు తమ గగనతలాన్ని మూసివేసింది. ఈ నిర్ణయంతో భారత్‌కు చెందిన విమానయాన సంస్థలపై పెను భారం పడనుంది. పాక్ చర్యతో భారత్‌లోని ప్రముఖ ఏవియేషన్ దిగ్గజం ఎయిరిండియాకు వేలకోట్ల నష్టం వాటిల్లింది. పాక్ గగనతలంపై భారత విమానాల రాకపోకలపై నిషేధం కారణంగా విమానాలు వేరే మార్గాల గుండా ప్రయాణిస్తున్నాయి. ఫలితంగా ప్రయాణ సమయం పెరిగింది. ముఖ్యంగా ఇంధనం ఖర్చు భారంగా మారింది. ఏడాది పాటూ ఇదే పరిస్థితి కొనసాగితే తమ సంస్థకు 591 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఎయిర్ ఇండియా అంచనా వేసింది. ఈ నష్టం నుంచి బయటపడేందుకు ప్రభుత్వం రాయితీ ఇవ్వాలని కోరుతూ విమానయాన శాఖకు ఎయిరిండియా యాజమాన్యం లేఖ రాసినట్లు సమాచారం. ఎయిర్ ఇండియా సహా, ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు కూడా సూచనలు, సలహాలను పౌర వైమానిక శాఖకు తెలియజేశాయి. వీటిని పరిశీలించి తగిన పరిష్కారం వెతికే పనిలో ఆ శాఖ తలమునకలవుతోంది.

## మరోసారి తగ్గిన బంగారం ధరలు.. తులం రేట్ ఇదే..

బంగారం కొనాలకుంటున్నారా.. ? అయితే మీకోసమే ఈ శుభవార్త. కొన్ని రోజుల క్రితం లక్షకు చేరిన బంగారం ధరలు ఇప్పుడు దిగివస్తున్నాయి. గత కొంతకాలంగా పరుగులు పెట్టిన పసిడి ఇప్పుడు నెమ్మదిగా తగ్గుతుంది. ముఖ్యంగా గత వారం రోజులుగా బంగారం ధరలలో అంతగా పెరుగుదల కనిపించడం లేదు. దీంతో పసిడి కొనుగోలుపై ఇప్పుడిప్పుడే ఆసక్తి చూపిస్తున్నారు సామాన్యులు. శుక్రవారం ఉదయం దేశీయ మార్కెట్లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. నిన్న అంటే గురువారం 22 క్యారెట్ల పసిడి రూ.87,750 ఉండగా.. ఈరోజు 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.87,740 చేరింది. అలాగే 24 క్యారెట్ల గోల్డ్ రూ.95,730 .. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,720 చేరింది. దీంతో అటు హైదరాబాద్, విజయవాడ, ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి..



### హైదరాబాద్ లో బంగారం ధరలు..

హైదరాబాద్ మార్కెట్లో శుక్రవారం ఉదయం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,740 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.95,720కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, నిజామాబాద్, వరంగల్ వంటి నగరాల్లో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

### ఇక పలు ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా..

ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,740, 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.95,720కు చేరింది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,890, 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.95,587కు చేరింది.

చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.87,740 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.95,720వద్ద కొనసాగుతుంది.

కోల్ కత్తాలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,740, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.95,720కు చేరింది.

అలాగే బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.87,740 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.95,720కు చేరింది.

కేరళ, పూణె, వడోదర, అహ్మదాబాద్ వంటి నగరాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## స్పోర్టీ లుక్‌తో ఆకర్షిస్తున్న నయా ఈవీ బైక్.. ధర ఎంతో తెలిస్తే షాక్..!

భారతీయ ఆటోమొబైల్ మార్కెట్‌లో ఎలక్ట్రిక్ బైక్‌లు ధర అనేది సామాన్యులకు దూరంగా ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ఈవీ స్కూటర్ల ధరల స్థాయిలోనే కొన్ని కంపెనీలు ఈవీ బైక్స్‌ను రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఒడిస్సీ కంపెనీ బడ్జెట్ ఫ్రెండ్లీ ఈవీ బైక్‌ను మార్కెట్‌లో రిలీజ్ చేసింది. ఒడిస్సీ ఈవీ బైక్ మంచి స్పోర్టీ లుక్‌తో ఆకట్టుకుంటుంది. ఒడిస్సీ కంపెనీ దేశంలోనే అత్యంత చౌకైన ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ బైక్‌గా పేరు పొందిన ఎవోకిస్ లైట్‌ను విడుదల చేసింది. ఈ బైక్ ప్రారంభ ధర కేవలం రూ.1,18,000గా ఉంది. ఈ ఎలక్ట్రిక్ బైక్‌కు 60 వాట్స్ బ్యాటరీతో ఆకట్టుకుంటుంది. ఒడిస్సీ ఎవోకిస్ లైట్ ఈవీ బైక్‌ను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 90 కి.మీ.లు



మైలేజ్ అందిస్తుంది. అలాగే ఎవోకిస్ లైట్ గంటకు 75 కి.మీ వేగంతో దూసుకుపోతుంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఒడిస్సీ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు నెమిన్ వోరా మాట్లాడుతూ స్పోర్టి రైడ్‌లను గతంలో కంటే మరింత అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఈ ఈవీ బైక్‌ను రిలీజ్ చేశామని పేర్కొన్నారు. ఈ బైక్ పనితీరుతో పాటు సరసమైన ధరలకు సంబంధించి కచ్చితమైన కలయికగా ఉంటుంది. ఎవోకిస్ లైట్ అధునాతన లక్షణాలతో ఆకట్టుకుంటుంది. కీలెస్ ఇగ్నిషన్, మల్టిపుల్ డ్రైవింగ్ మోడ్‌లు, మోటార్ కట్-ఆఫ్ స్విచ్, యాంటీ-థెఫ్ట్ లాక్, స్మార్ట్ బ్యాటరీ వంటి ఫీచర్లు ఈ బైక్‌ను మరింత ఆకర్షించేలా చేస్తున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బైక్ కోబాల్ట్ బ్లూ, ఫైర్ రెడ్, లైమ్ గ్రీన్, మాగ్నా వైట్ మరియు బ్లాక్ వంటి ఐదు రంగుల్లో కొనుగోలుకు అందుబాటులో ఉంది.

## ఐపీఎల్‌లో సూర్య ప్రభంజనం.. 11 ఏళ్ల రికార్డు బద్ధలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సూర్యకుమార్ యాదవ్ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్ చరిత్రలో వరుసగా 25కుపైగా స్కోర్లు బాదిన తొలి క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. ముంబై ఇండియన్స్ తరఫున విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడుతున్న ఈ మిస్టర్ 360 రాజస్థాన్ రాయల్స్ తో మ్యాచ్‌లో ఈ రికార్డుకు చేరవయ్యాడు.డెత్ ఓవర్లలో బౌండరీలతో చెలరేగిన సూర్య 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన .. 11వసారి ఈ 25కు పైగా స్కోర్ నమోదు చేశాడు. దాంతో, ఐపీఎల్‌లో ఈ మైలురాయికి చేరువైన తొలి క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడీ హిట్టర్. ఈ ముంబై చిచ్చరపిడుగు ధాటికి రాబిన్ ఊతప్ప రికార్డు బద్దలైంది.ఒకప్పుడు ఐపీఎల్ స్టార్‌గా పేరొందిన రాబిన్ ఊతప్ప 2014లో సుడిగాలిలా చెలరేగాడు. ఆ ఏడాది కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడిన ఊతప్ప తన విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. వరుసగా 10 మ్యాచుల్లో 25కు పైగా



స్కోర్లతో రికార్డు నెలకొల్పాడు. ఆ తర్వాత 10 సీజన్లు జరిగినా ఎవరూ ఈ రికార్డును బ్రేక్ చేయలేకపోయారు.

### 145.32 స్ట్రయిక్ రేటుతో

అయితే.. 18వ ఎడిషన్‌లో నిలకడగా రాణిస్తున్న సూర్య.. తనవైన స్కూప్ షాట్లతో విరుచుకుపడుతూ వరుసగా 11 సార్లు 25కు పైగా పరుగులు బాదాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై 29 పరుగులు చేసిన సూర్య.. ఆ తర్వాత జరిగిన పది మ్యాచుల్లో దంచి కొట్టాడు. గుజరాత్‌పై 48, కోల్‌కతాపై 27 నాటౌట్, లక్నోపై 67, ఆర్సీబీపై 28, ఢిల్లీపై 40, హైదరాబాద్‌పై 26,సీఎస్కేపై 68 నాటౌట్, హైదరాబాద్‌పై 40 నాటౌట్, లక్నోపై 54, రాజస్థాన్‌పై 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.సూర్య మెరుపులతో నెల క్రితం 7వ స్థానంలో ఉన్న ముంబై డబుల్ హ్యాట్రిక్ విక్టరీలతో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. వరల్డ్ క్లాస్ బౌలర్లను ఉతికారేస్తూ ముంబై విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న సూర్య.. ఇప్పటివరకూ 150 మ్యాచ్‌లు ఆడాడు. 145.32 స్ట్రయిక్ రేటుతో వీరవిహారం చేసిన అతడు 3,594 రన్స్ సాధించాడు. అతడి ఖాతాలో 24 అర్ధ శతకాలు ఉండగా.. అత్యధిక వ్యక్తిగత స్కోర్.. 103.

## హైదరాబాద్ ఓటమి, గుజరాత్ ఘన విజయం

సన్‌రైజర్స్‌తో జరుగుతున్న కీలక మ్యాచ్‌లో హైదరాబాద్ ఓటమి చెందింది. 38 పరుగుల తేడాతో గుజరాత్ ఘన విజయం సాధించి టాప్ 2 పొజిషన్‌కు చేరుకుంది. ఈ ఓటమితో సన్‌రైజర్స్ ప్లేఆఫ్స్ ఆశలు దాదాపుగా గల్లంతయ్యాయి. సన్‌రైజర్స్ టాస్ గెలవడంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ పరుగుల వరద పారించింది. తొలుత సాయి సుదర్శన్ (48) జట్టుకు శుభారంభాన్ని ఇవ్వడం ఆ తరువాత శుభ్‌మన్ గిల్ (76), జోస్ బట్లర్ (64) చెలరేగి ఆడటంతో గుజరాత్ పరుగుల వరద పారించింది. నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 224 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ బౌలర్లలో ఉనద్కత్ 3, కమిన్స్,



అన్సారీ చెరో వికెట్ తీశారు.225 పరుగుల భారీ లక్ష్యంతో ఛేదనకు దిగిన సన్‌రైజర్స్ తొలి 5 ఓవర్లలో గుజరాత్‌కు దీటుగా రన్ రేట్ కొనసాగిస్తూ దృఢంగా కనిపించింది., అభిషేక్ వర్మ రాణించినా మిగతా వారు విఫలం కావడంతో జట్టుకు ఓటమి తప్పలేదు. కేవలం 186 పరుగులకే ఆలౌట్ అయ్యింది. క్లాసెన్ (23), నితీశ్ కుమార్ రెడ్డి (21), ప్యాట్ కమిన్స్ (19) ఓ మోస్తరు పరుగులు చేశారు. చివరి ఓవర్లో నితీశ్ రెడ్డి, కమిన్స్ సిక్సులు బాదారు. కానీ మిడిల్ ఓవర్స్‌లో స్కోరింగ్ లేక చివరకు హైదరాబాద్ ఓటమి చవి చూసింది. ఇప్పటివరకూ 10 మ్యాచులు ఆడిన సన్‌రైజర్స్‌కు ఇది ఏడో ఓటమి.

# స్పోర్ట్స్

## పాకిస్థాన్ క్రికెటర్లకు బిగ్ షాక్..

### మరో ముగ్గురి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలపై నిషేధం..!



పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తత నెలకొంది. టెర్రరిస్ట్ అటాక్ ప్రభావంతో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై తీవ్ర ప్రభావం పడింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌కు చెందిన సెలబ్రిటీలు, క్రికెటర్లు, మాజీ ఆటగాళ్ల సోషల్ మీడియా ఖాతాలపై కేంద్రం నిషేధం విధిస్తోంది. ఇప్పటికే షోయబ్ అక్తర్, వసీం అక్రమ్ వకార్ యూనిస్‌ల.. ఇన్‌స్టా, యూట్యూబ్ ఖాతాలు మనదేశంలో పనిచేయడం లేదు. తాజాగా మాజీ కెప్టెన్ బాబర్ అజాం , ప్రస్తుత సారథి మహ్మద్ రిజ్వాన్, పేసర్ షాహీన్ ఆఫ్రిదిల ఇన్‌స్టా అకౌంట్లను కేంద్రం నిలిపివేసింది.పాకిస్థాన్ సినీతారలు హనియా అమిర్, అలీ జఫర్ ఇన్‌స్టా అకౌంట్లను సైతం నిషేధించారు. ఇప్పటికే దాయది దేశానికి చెందిన మాజీ క్రికెటర్లు బసిత్ అలీ, షాహిద్ ఆఫ్రిదిల యూట్యూబ్ ఖాతాలను కేంద్రం నిలిపి వేసిన విషయం తెలిసిందే. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం సమీపంలోని బైసరన్ లోయ( లో ఉగ్రదాడికి భారత ప్రభుత్వం ప్రతీకారానికి సిద్ధమవుతోంది.

### ఆర్మీకి ఫ్రీ హ్యాండ్

వేసవిలో పర్యటనలతో సేదతీరేందుకు వచ్చిన 26 మందిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదుల కోసం భారత సైన్యం జల్లెడ పడుతుంది. అమాయకులను బలిగొన్న టెర్రరిస్టుల ఇళ్లను పేల్చేసిన భారత ఆర్మీ.. వాళ్లను మట్టుబెట్టేందుకు వ్యూహ రచన చేస్తోంది. రెండు రోజుల క్రితమే భద్రతా అధికారులతో సమావేశం కీలక సమావేశం నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ.. ఆర్మీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. ప్రతీకార దాడికి అనువైన స్థలం, సమయాన్ని ఎంచుకోవాల్సిన బాధ్యతలను వాళ్లకే అప్పగించారు.



# ఇలాంటి రోజొస్తుందని ముందే ఊహించా

'సోషల్ మీడియాపై ప్రజల్లో పెరిగిపోతున్న వ్యామోహం చూసి ఇలాంటి రోజు ఒకటొస్తుందని నేను ముందే ఊహించా.' అన్నారు బాలీవుడ్ నటి తాప్సీ పన్ను. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ మిషా అగర్వాల్ ఆత్మహత్యకు పాల్పడిన విషయం ప్రస్తుతం బీటౌన్‌లో చర్చనీయాంశమైంది. ఆన్‌లైన్‌లో తనని అనుసరించే వారి సంఖ్య తగ్గడం వల్లే మిషా ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ విషయంపై తాప్సీ తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు.'కుటుంబ సభ్యులు చూపిస్తున్న ప్రేమకంటే ఆన్‌లైన్ ప్రేమపైనే జనాలు ఎక్కువ మక్కువ చూపిస్తున్నారు. మనిషికి జీవితానికి మించింది వేరొకటి ఉండ దు. కానీ జీవితం కంటే ఫాలోవ ర్స్ సంఖ్యకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారంటే వీళ్లని ఏమనాలి? ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించుకున్న డిగ్రీలను సైతం లైకులు, కామెంట్స్ డామినేట్ చేస్తున్నాయి. ఈ ప్రమాద ఘంటిక మోగి చాలాకాలమైంది. సమాజమే ఇంకా గుర్తించలేదు' అంటూ బాధను వ్యక్తం చేశారు తాప్సీ.




# ఆసక్తి కలిగిస్తున్న 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్

ప్రముఖ కమెడియన్, నటుడు ప్రవీణ్ త్వరలోనే భకాసుర అనే రెస్టారెంట్‌ను ప్రారంభించబోతున్నారు.. అనే న్యూస్ అందరిలోనూ కాస్త ఆసక్తి కలిగించి వైరల్‌గా మారింది. అయితే ప్రవీణ్ నటుడిగా బిజీగానే ఉన్నాడు కదా.. మరీ వ్యాపారంలోకి ఎందుకు వెళ్లుతున్నాడు అనే సందేహం కూడా అందరిలో కలిగింది. అయితే ఎట్టకేలకు ఇప్పుడు ఈ న్యూస్‌పై ఓ క్లారిటీ వచ్చింది. ప్రవీణ్ ఎటువంటి రెస్టారెంట్‌ను పెట్టడం లేదు.. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పేరు 'భకాసుర రెస్టారెంట్'. ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రవీణ్ పెద్ద గరిటెతో వంట చేస్తుండటం.. ఆ పక్కనే ఇతర పాత్రలు ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. ఆ పోస్టర్‌లోనే గమనిస్తే వైవా హర్ష, షైనింగ్ ఫణి మరో వైపు విచిత్రంగా సమ్‌థింగ్ స్పెషల్ పాత్రలుగా కనిపిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్దమైంది.ప్రమోషనల్ భాగంగా ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతరంతో పాటు అన్ని వర్గాలు అలరించే అంశాలున్నాయి. ప్రతి సన్నివేశం అందరికి ఎంతో థ్రిల్‌ను పంచుతుంది. ప్రవీణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాగా ఇది ఉండబోతుంది. నటుడిగా ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా చిత్రం తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది' అన్నారు. ప్రవీణ్, వైవా హర్ష, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్‌ఓ: ఏలూరు శ్రీను, మదూరి మధు, నిర్మాతలు: లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి, దర్శకత్వం: ఎస్‌జే శివ.

# తడబడుతున్న కెరీర్...



అదృష్టం ఒకసారి తలుపు తడితే... దురదృష్టం తెరిచే వరకూ కొడుతుందని పెద్దలు చెబుతుంటారు. తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య విషయంలో అది నిజమేననిపిస్తోంది. ఒక్కసారిగా 'బేబీ' మూవీతో లైమ్ లైట్ లోకి వచ్చిన వైష్ణవి చైతన్య కెరీర్ ఇప్పుడు అగమ్యగోచరంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. షార్ట్ ఫిలిమ్స్ నుండి వెండితెరపైకి అడుగుపెట్టిన వైష్ణవి చైతన్య తొలి రోజుల్లో చిన్న చిన్న పాత్రలకే పరిమితమైంది. చెల్లెలి పాత్రలతో అలా ఇలా కనిపించి... ఒక్కసారిగా 'బేబీ'తో ఓవర్ నైట్ క్రేజీ హీరోయిన్ కేటగిరిలోకి చేరిపోయింది. ఒక్క అవకాశం... ఒకే ఒక్క అవకాశం... అంటూ ఎదురుచూసే వందలాది మంది అమ్మాయిలలో ఎవరికో గానీ దక్కని ఛాన్స్ వైష్ణవికి 'బేబీ'తో దక్కింది. తొలుత ఆ సినిమా చేయడానికి అమ్మడు కాస్తంత ఆలోచించినా... చివరకు పాత్రను ఓన్ చేసుకుని బాగా పండించింది. నటిగా మంచి మార్కులు పడటమే కాదు... వైష్ణవికి పలు అవకాశాలను తెచ్చిపెట్టింది 'బేబీ' చిత్రం. అయితే... 'బేబీ'తో ఒకసారి వైష్ణవి చైతన్య తలుపు తట్టింది అదృష్టదేవత. కానీ ఇప్పుడు దురదృష్టదేవత మాత్రం ఆమెను ఓ పట్టాన వదిలిపెట్టేలా లేదు. 'బేబీ' తర్వాత ఏకంగా దిల్ రాజు బ్యానర్ లో ఛాన్స్ దక్కించుకుంది వైష్ణవి. నిర్మాత శిరీష్ తనయుడు ఆశిష్ సరసన 'లవ్ మీ'లో నటించింది. బట్.. ఆ సినిమా ఊహించని విధంగా దారుణంగా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దాంతో ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ బ్యానర్ లో చేస్తున్న 'జాక్'తో ఆ లోటును అధిగమించగలనని వైష్ణవి భావించింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా, బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'జాక్' కూడా పరాజయం పాలు కావడంతో అమ్మడికి ఇప్పుడేమీ పాలు పోవడం లేదు. నిజానికి 'లవ్ మీ'తో పోల్చితే... 'జాక్'లో ఆమెది అస్సలు ప్రాధాన్యం ఉన్న పాత్రే కాదు. కానీ సినిమా సక్సెస్ అయితే చాలు అని వైష్ణవి భావించినా... అది కూడా జరగలేదు.ఇదిలా ఉంటే... వైష్ణవి ఇప్పుడు మరోసారి ఆనంద్ దేవరకొండ సరసన ఓ సినిమాలో చేస్తోంది. 'నైన్టీస్' వెబ్ సీరిస్ కు సీక్వెల్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా తనను తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కిస్తుందని 'బేబీ' భామ భావిస్తోంది. అయితే... 'బేబీ' హిట్ అయిన తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవితోనే ఓ కొత్త దర్శకుడితో సినిమా తీస్తున్నట్టు ఎస్.కె.ఎన్., సాయి రాజేశ్ ప్రకటించారు. కానీ ఆ తర్వాత వైష్ణవితో వచ్చిన మనస్పర్థల కారణంగా ఆ సినిమా ఆగిపోయిందని తెలుస్తోంది.



# హైదరాబాద్ జోష్ 'దేత్తడి'

అగ్ర నిర్మాత దిల్‌రాజు తెరకెక్కిస్తున్న 60వ చిత్రానికి 'దేత్తడి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఆశిష్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా ఆదిత్య రావు గంగసాని దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. గురువారం హీరో ఆశిష్ పుట్టినరోజు సందర్భంగా సినిమా టైటిల్‌ను ప్రకటించడంతో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'హైదరాబాద్ నేపథ్య కథాంశమిది.ఇక్కడి యువత తాలూకు జోష్, వారిదైన ప్రత్యేక కల్చర్‌ను ఆవిష్కరిస్తుంది. ఆద్యంతం చక్కటి వినోదంతో పాటు హృదయాన్ని స్పృశించే భావోద్వేగాలుంటాయి. మాస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది' అని చిత్రబృందం పేర్కొంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో హీరో ఆశిష్ డప్పు వాద్యకారుడి గెటప్‌లో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ చిత్రానికి నిర్మాణ సంస్థ: శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, రుతమ్ స్టోరీ ల్యాబ్, నిర్మాతలు: దిల్‌రాజు, శిరీష్, దర్శకత్వం: ఆదిత్యరావు గంగసాని.

# అదృష్టం అంటే ఈ అమ్మడిదే.. సూర్యకు జోడిగా స్టార్ హీరోయిన్



తమిళ్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తూ హిట్స్ అందుకుంటున్నాడు దర్శకుడు వెంకీ అట్లూరి. తెలుగులో హీరోగా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత దర్శకుడిగా మారాడు వెంకీ అట్లూరి. ఇటీవలే ధనుష్ హీరోగా నటించిన సార్ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఆతర్వాత దుల్కర్ సల్మాన్ తో కలిసి లక్కీ భాస్కర్ సినిమా చేశాడు. ఈ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఇప్పుడు స్టార్ హీరో సూర్యతో కలిసి సినిమా చేస్తున్నాడు వెంకీ అట్లూరి. ఇప్పటికే ఈ సినిమా ఫిక్స్ అయ్యింది. సూర్య రీసెంట్ గా రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాకు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా మంచి టాక్ తో దూసుకుపోతుంది.ఇక ఇప్పుడు సూర్య, వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పనులు ఇప్పటికే మొదలు పెట్టేశాడట్ వెంకీ. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ను కూడా ఫిక్స్ చేశారని తెలుస్తుంది. వెంకీ , సూర్య కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమాలో కీర్తిసురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. ఇప్పటికే కీర్తిసురేష్ ను సంప్రదించారని ఆమె కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. అయితే ఇటీవలే నితిన్ హీరోగా నటిస్తున్న ఎల్లమ్మ అనే సినిమాలోనూ కీర్తి హీరోయిన్ గా చేస్తుందని టాక్ వచ్చింది. కానీ ఆ సినిమా నుంచి కూడా ఆమె తప్పుకుందని అంటున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492